క్లుప్తంగా

హామీల అమలులో విఫలం



మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

టేకులపల్లి: ఎన్నికలకు ముందు కాంగ్రెస్ నాయకులు హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలు విఫలమైందని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ టేకులపల్లి మండల కార్యదర్శి కల్తీ వెంకటేశ్వర్లు అన్నారు. ఈ మేరకు బుధవారం టేకులపల్లిలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. రైతు రుణమాఫీకి నిబంధనలు పెడుతోందని, రైతు భరోసాకు కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. పెన్షన్ పెంపుపై నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భూక్యా హర్ష్య, ధరావత్ వెంకన్న, ఎట్టి నరసింహారావు, గుగులోతు రామచందర్, మేకల వినోద్, పూనెం సమ్మయ్య, బానోతు వెంకట్రావు, రుక్కమ్మ, కోడం రవి, డి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రేషన్ కార్డులు ఇవ్వండి..

సింగరేణి(కొత్తగూడెం): ఈనెల 26 నుంచి పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో రేషన్ జారీ చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని ఈ నేపథ్యంలో సింగరేణిలో రిటైర్డ్ అయిన ఉద్యోగులకు ఎలాంటి షరతులు లేకుండా రేషన్ కార్డులు ఇవ్వాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. కులగణనలో నమోదు చేసిన ఆధారాల ప్రకారం దరఖాస్తు చేసుకున్న వారందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయాలని, ఎలాంటి నిబంధనలు లేకుండా రిటైర్డ్ అయిన కార్మికులకు ఇవ్వాలని, అదేవిధంగా డీఎల్ఆర్ ప్రతీ కార్మికుడికి రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

వంటగ్యాస్ కస్టమర్లకు లక్కీ డ్రా



డ్రాలో విజేతను ప్రకటిస్తున్న దృశ్యం

కొత్తగూడెంఅర్బన్: ఇండేన్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్స్ నిర్వహిస్తున్న స్టవ్ ఎక్స్ఛేంజ్ మేళాలో వినియోగదారులందరూ పాల్గొని లక్కీ డ్రాను సద్వినియోగం చేసుకోవాలని కొత్తగూడెం ఇండేన్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ ఎస్వీ రామ్మోహన్, సూర్యాపేట ఎల్ఎస్ఏ సీనియర్ సేల్స్ ఆఫీసర్ అంకుర్ ఓలే కోరారు. బుధవారం కొత్తగూడెంలో విజేతను ఎంపిక చేసి 25 గ్రాముల సిల్వర్ కాయిన్‌ను అందజేశారు.

21న లెనిన్ శత వర్ధంతి సభ

పాల్వంచరూరల్: ఈనెల 12న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్న లెనిన్ శత వర్ధంతి ముగింపు సభను విజయవంతం చేసేందుకు తరలిరావాలని సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ పార్టీ జిల్లా నాయకుడు కల్లూరి కిషోర్ కోరారు. ఈ మేరకు ప్రచారపత్రాలను బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సభకు విద్యార్థులు, మేధావులు, కార్మిక, కర్షకులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పూనెం రమేష్, రాయబారపు వెంకటేశ్వర్లు, గోనెల రమేష్, వేల్పుల రమేష్, కుంజా రమేష్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకోండి..



మాట్లాడుతున్న ఎంపీడీఓ విజయభాస్కర్‌రెడ్డి

పాల్వంచరూరల్: ప్రభుత్వ పథకాల కోసం అర్హులు ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని ఎంపీడీఓ కె.విజయభాస్కరరెడ్డి, తహసీల్దార్ వివేక్ అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం ప్రభుత్వ పథకాల అమలుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ, తహసీల్దార్ పాల్గొని మాట్లాడారు. మండలంలో నేటి నుంచి 18వ తేదీ వరకు ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల గుర్తింపు కార్యక్రమం సందర్భంగా గ్రామపంచాయతీలో గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మున్సిపల్ కమిషనర్ పి.సుజాత మాట్లాడుతూ.. 21వ తేదీ నుంచి మున్సిపాలిటీలోని అన్ని వార్డులలో వార్డు సభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సిబ్బంది పారదర్శకంగా, నిబద్ధతతో ప్రభుత్వానికి చెడ్డపేరు రాకుండా పని పూర్తయ్యే వరకు సెలవుదినాలలో కూడా పని చేయాలన్నారు.

అంబరాన్నంటిన సంక్రాంతి సంబరం





సంక్రాంతి సంబరాలను మంగళ, బుధవారం ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. మహిళలు ఇంటి ముంగిట రంగవల్లులను అందంగా తీర్చిదిద్దారు. ముగ్గులపై గొబ్బెమ్మలు, పండ్లు, పూలు పెట్టి మురిసిపోయారు. కుటుంబ సమేతంగా ఆలయాలకు వెళ్లి పూజలు చేశారు. రైతులు గోవులకు ప్రత్యేక పూజలు చేశారు. గంగిరెద్దుల ఆటలు ఆకట్టుకున్నాయి. హరిదాసుల కీర్తనలతో వీధుల్లో పండుగ సందడి నెలకొంది. పలుచోట్ల మహిళలకు ముగ్గుల పోటీలు, యువతకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. పలువురు కోడిపందాలు తిలకించేందుకు ఆంధ్రా తరలివెళ్లారు.

– సాక్షి నెట్‌వర్క్



ఇల్లెందురూరల్: తిలక్‌నగర్‌లో...



టేకులపల్లిలో ముగ్గు వేస్తున్న యువతులు



తావుర్యాతండాలో ముగ్గుల పోటీ విజేతకు బహుమతి అందజేస్తున్న ఎస్‌ఐ సురేష్



హనుమా తండాలో..



ఇల్లెందు: ముగ్గుల పోటీలను పరిశీలిస్తున్న సీపీఎం, ఐద్వా కమిటీ సభ్యులు జైబున్నిసా బేగం తదితరులు





జూలూరుపాడులో గొబ్బెమ్మలకు పూజలు నిర్వహిస్తున్న యువతి, బేతాళపాడులో ముగ్గు వేస్తున్న మహిళ



ఇల్లెందురూరల్: కొత్తూరులో బహుమతులు అందజేస్తున్న దృశ్యం



ఇల్లెందురూరల్: తాడాటలో పోటీ పడుతున్న మహిళలు



ఇల్లెందులో ముగ్గుల పోటీ విజేతకు బహుమతి అందజేస్తున్న వాసవీ క్లబ్ సభ్యులు



ఇల్లెందులో...



టేకులపల్లి: బహుమతి అందజేస్తున్న దృశ్యం

మహిళల ప్రతిభ వెలకట్టలేనిది..



బహుమతులను అందజేస్తున్న పాదెం వీరయ్య

కొత్తగూడెంరూరల్: సమాజంలో పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో పోటీలు పడుతున్నారని వారి ప్రతిభ వెలకట్టలేనిదని తెలంగాణ ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య అన్నారు. కొత్తగూడెం పట్టణం రామవరంలోని 8వ వార్డులో యూత్ కాంగ్రెస్ నాయకులు గడ్డం రాజశేఖర్ ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ పోటీలో 77మంది మహిళలు పాల్గొని ముగ్గులు వేశారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న వీరయ్య విజేత బహుమతులను ప్రదానం చేశారు. అనంతరం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు శుభాకాంక్షలు



కలెక్టర్ పాటిల్‌కు డైరీ అందజేస్తున్న దృశ్యం

సింగరేణి(కొత్తగూడెం): కలెక్టర్ జితేష్ వి.పాటిల్‌కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం (టీఎస్‌జీఆర్ఈఏ) నాయకులు బుధవారం కలెక్టర్ చాంబర్‌లో కలిసి శాలువాతో సన్మానించి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర క్యాలెండర్ (2025)ను అందజేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఈజీఆర్ వెస్లీ, ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకటేశ్వరరావు, ఎస్ కుమార్, డీఆర్ ప్రసాద్‌రావు, సీహెచ్ తిరుపులు పాల్గొన్నారు. అదేవిధంగా కలెక్టర్ జితేష్ వి.పాటిల్‌ను, జిల్లా ఎస్పీ రోహిత్ రాజును, అడిషినల్ కలెక్టర్ వేణుగోపాల్‌ను బుధవారం వారి కార్యాలయాల్లో వేర్వేరుగా రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాస్‌రావు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కొండం వెంకన్న, వై.వెంకటేశ్వర్లు, ఉండేటి శాంతివర్ధన్, ఉండేటి ధనయ్య తదితరులు పాల్గొన్నారు.

సర్వే పకడ్బందీగా చేపట్టాలి



మాట్లాడుతున్న ఎంపీడీఓ ధన్‌సింగ్

ఇల్లెందురూరల్: ప్రభుత్వ నిబంధనలకు లోబడి సంక్షేమ పథకాల అర్హుల ఎంపిక ప్రక్రియ చేపట్టాలని ఎంపీడీఓ ధన్‌సింగ్ సూచించారు. మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు సంబంధించి బుధవారం వివిధ శాఖల అధికారులు, సిబ్బందితో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ ధన్‌సింగ్ మాట్లాడుతూ.. రైతు భరోసా పథకం అమలు కోసం సాగులో లేని భూముల గుర్తింపును వ్యవసాయ, రెవెన్యూ శాఖల అధికారులు, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి పంచాయతీ కార్యదర్శులు సర్వే చేయాలని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలుకు అర్హులను పంచాయతీ కార్యదర్శులు, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది సర్వే చేయాల్సి ఉంటుందని చెప్పారు. ప్రభుత్వం విడుదల చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా సర్వే ప్రారంభించి ఈ నెల 20వ తేదీ నాటికి పూర్తి చేయాలన్నారు. 21, 22 తేదీలలో నివేదికను గ్రామసభలలో వివరించాల్సి ఉంటుందని చెప్పారు. ప్రక్రియ వేగవంతంగా పక్కాగా చేపట్టేందుకు సంబంధిత అధికారులు, సిబ్బంది సమన్వయంతో ముందుకు సాగాలని కోరారు. తహసీల్దార్ రవికుమార్, ఎంపీఓ చిరంజీవి, ఏఓ సతీష్, ఏపీఓ శంకర్ పాల్గొన్నారు.

వచ్చే నెల 7న 'లక్ష డప్పులు.. వేల గొంతులు'

టేకులపల్లి: ఎస్సీ వర్గీకరణ అమలు కోరుతూ అన్ని కులసంఘాలు మరియు ప్రజా సంఘాల సంఘీభావ సదస్సు మరియు ఫిబ్రవరి 7న జరగనున్న లక్ష డప్పులు.. వేల గొంతులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీపీఎఫ్ రాష్ట్ర కోకన్వీనర్ మెంతెన సంజీవరావు పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం టేకులపల్లిలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ సామాజిక న్యాయమని ఇందులో ఉన్న 59 ఉపకులాలు జనాభా దామాషా ప్రకారం అమలు చేయాలని కోరారు. మాల, మాదిగల మధ్య ఉన్న తారతమ్యాలను దూరం చేసి వర్గీకరణ ఫలాలను పంచుకుని కలిసి ఉండాలని ప్రభుత్వం తమ రాజకీయ ప్రయోజనం కోసం రెండువర్గాల మధ్య కొట్లాడే విధంగా చూడకూడదని సుప్రీంకోర్టు తీర్పునే అనుసరించి ఏబీసీడీ వర్గీకరణ అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈనెల 16న పాల్వంచలో జరిగే కార్యక్రమానికి మందకృష్ణ మాదిగ హాజరవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెంతెన ప్రభాకర్, తాటి రవి, ఎట్టి ప్రశాంత్, మేకల సతీష్, మంతెన కొండలరావు, బొమ్మెర జగన్ మోహన్రావు, కాళ్ల రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ న్యాయమైన సామాజిక ఉద్యమం



మాట్లాడుతున్న సిద్దెల రవి

సింగరేణి(కొత్తగూడెం): ఎస్సీ వర్గీకరణ న్యాయమైన, ధర్మమైన సామాజిక ఉద్యమమని, ప్రముఖ విద్యావేత్త, అంబేడ్కర్ జాతీయ ఫెలోషిప్ అవార్డు గ్రహీత సిద్దెల రవి అన్నారు. బుధవారం కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని రామవరం 6వ వార్డులోని మాదిగ సంక్షేమ భవన్‌లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. పలువురు అభ్యుదయ, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు. మాట్లాడుతూ.. తెలుగు రాష్ట్రాల్లో ఎస్సీ వర్గీకరణ కోరుతూ దండోరా పేరుతో 30 ఏళ్లుగా చేస్తున్న ఉద్యమం, న్యాయమైన, ధర్మమైన, రాజ్యాంగ బద్ధమైన శాంతియుత పోరాటమన్నారు. ఈ ఉద్యమం పలు ఉద్యమాలకు దిక్సూచిగా నిలిచిందన్నారు. ఇటీవల సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి ఎస్సీ వర్గీకరణ తక్షణమే అమలు జరిగేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తూముల శ్రీను, సంకుబాపన అనుదీప్, షబ్బీర్, దూడల బుచ్చయ్య, బిక్కులాల్, కోయ్యడ వెంకటేశ్వర్లు, చాట్ల హనుమంతరావు, మోదుగా జోగారావు, వేల్పుల భాస్కర్, సిద్దెల హుస్సేన్, చర్ల నాగేశ్వరరావు, గూడెల్లి యాకయ్య, బాలకృష్ణ, బరిగెల భూపేష్, సలిగంటి బాబు, ముస్తఫా, డప్పు కుమార్, సామర్ల సమ్మయ్య, పోషం పాల్గొన్నారు.

20న చలో భద్రాచలం



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

ఇల్లెందురూరల్: ఈనెల 20న చలో భద్రాచలం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని బొజ్జాయిగూడెం సమ్మక్క, సారలమ్మ ఆలయంలో ప్రచార పోస్టర్లను సంఘం నేతలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వాగబోయిన చంద్రయ్య, సురేష్ మాట్లాడూతూ.. జీఓ నంబర్ 3 ద్వారా ఆదివాసీలకు నూరుశాతం రిజర్వేషన్ వర్తించేలా అమలు చేయాలని, లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని, ఆదివాసీ చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని, జీఓ నంబర్ 33ను ఏజెన్సీ ప్రాంతాలలో రద్దు చేసి పెసా కమిటీల ద్వారానే ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక చేపట్టాలని తదితర డిమాండ్లతో ఐటీడీఏ ముట్టడి కార్యక్రమం నిర్వహిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమానికి ఆదివాసీలు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో కొర్స కోటయ్య, ఈసాల రవి, కోరం సమ్మయ్య, కోరం ప్రభాకర్, కల్తి నాగేంద్రబాబు, ఈసం పవన్, సిద్ధబోయిన వంశీ, గుమ్మడి వీరభద్రం, తాటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

రేపు బహిరంగ వేలంపాట

పాల్వంచరూరల్: శ్రీకనకదుర్గ (పెద్దమ్మతల్లి) ఆలయానికి చెందిన కొత్త కాంప్లెక్స్‌లోని 4వ, 10వ నంబర్ వ్యాపార దుకాణాలకు, రెండు ఏసీ ఫంక్షన్ హాళ్లకు మూడు సంవత్సరాల కాల పరిమితికి లైసెన్స్ లీజు హక్కుల పొందేందుకు, దేవస్థానం పొగు చేసిన చీరలు, పాత కాంప్లెక్స్‌లోని 1వ నంబర్ షాపులోని బల్లలు, బొమ్మలు, ఇతర వస్తువుల అమ్మకమునకుగాను ఈనెల 17వ తేదీన టెండర్ కం బహిరంగ వేలంపాట నిర్వహించనున్నట్లు ఈఓ ఎన్.రజనీకుమారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 10.30 గంటల నుంచి దేవస్థానం కార్యాలయంలో షెడ్యూల్ పొందవచ్చన్నారు. డీడీని జతపరిచి టెండర్ వేసి వేలంపాటలో పాల్గొనాలని పేర్కొన్నారు.

పండ్లు పంపిణీ



పండ్లు అందజేస్తున్న నాయకులు


కొత్తగూడెంరూరల్: మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ జన్మదినం సందర్భంగా జిల్లా సర్వజన ఆస్పత్రిలో పండ్లు పంపిణీ చేశారు. రాయల శాంతయ్య, పల్లపు వెంకటేశ్వర్లు, ముద్దంగుల రామకృష్ణ, పల్లపు బాలరాజు, మహ్మద్ ఇఫ్తకర్, సంతోష్, రాకేష్, మధు, వంశీకృష్ణ, సతీష్, కోటేశ్, పండు, గణేష్, రమేష్ తదితరులు ఉన్నారు.

ఘనంగా మాయావతి జన్మదిన వేడుకలు

జూలూరుపాడు: బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) అధినేత్రి మాయావతి 69వ జన్మదిన వేడుకలు ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం జూలూరుపాడులో ఘనంగా నిర్వహించారు. కేక్‌ను కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. తంబర్ల నరసింహారావు, భోగ లలిత తదితరులు పాల్గొన్నారు.

కొత్తగూడెంఅర్బన్: బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి ప్రదాత ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి పుట్టినరోజు సందర్భంగా బుధవారం బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యర్రా కామేష్ ఆధ్వర్యంలో ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గంధం మల్లికార్జునరావు, నాగుల రవికుమార్, రాయరాకుల నరసింహరావు, శివ పాల్గొన్నారు.

వ్యక్తి మృతి



సత్యనారాయణ (ఫైల్)

జూలూరుపాడు: అనంతారం గ్రామానికి చెందిన మందరెకల సత్యనారాయణ(45) కిడ్నీ సంబంధిత వ్యాధితో మంగళవారం తెల్లవారుజామున మృతి చెందాడు. మృతుడికి భార్య రమణ, కొడుకు ఉన్నారు. గడిచిన ఆరునెలల్లో గ్రామంలో కిడ్నీ వ్యాధితో ఐదుగురు మృతి చెందడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

కార్మికోద్యమ నిర్మాణం అవసరం



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

ఇల్లెందు: దేశంలో మోదీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక అనుసరిస్తున్నతిరేక చర్యలకు నిరసనగా బలమైన కార్మికోద్యమ నిర్మాణం అవసరం అని ఇఫ్టూ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.సారంగపాణి అన్నారు. ఈ మేరకు బుధవారం ఇల్లెందులో రెండు కార్మిక సంఘాల ఇఫ్టూ విలీన పోస్టర్లు ఆవిష్కరించారు. అనంతరం డి.మోహన్‌రావు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సారంగపాణి మాట్లాడుతూ.. ఈ నెల 18న కొత్తగూడెంలో రెండు ఇఫ్టూ కార్మిక సంఘాల విలీనసభ జరుగుతుందన్నారు. 44 కార్మిక చట్టాలను సవరించి నాలుగు లేబర్‌కోడ్‌లను తీసుకొచ్చి కార్మిక హక్కులను కాలరాసేందుకు కేంద్రంలోని మోదీ సర్కార్ ప్రయత్నిస్తోందన్నారు. దీనికి వ్యతిరేకంగా దేశంలో బలమైన కార్మిక సంఘం నిర్మాణం చేయాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నరాటి వెంకన్న, కె.శ్రీనివాస్, చారి, నర్సింహారావు, వరప్రసాద్, ధనుంజయ, ఆంజయ్య, మహేందర్, సర్వయ్య, ఉప్పలయ్య, సైదులు, కోటయ్య, రామకృష్ణ పాల్గొన్నారు.

మైనింగ్ స్టాఫ్ సమస్యలు పరిష్కరించాలి

సింగరేణి(కొత్తగూడెం): సింగరేణిలో మైనింగ్ స్టాఫ్ సమస్యలు పరిష్కరించాలని, ఉత్పత్తిలో కీలకమైన వారికి ప్రమోషన్ కల్పించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మందా నర్సింహారావు కోరారు. ఈ మేరకు బుధవారం సింగరేణి ప్రధాన కార్యాలయంలోని జీఎం పర్సనల్‌కు వినతిపత్రం అందజేశారు. మాట్లాడుతూ.. 2016 బ్యాచ్ జేఎంఈటీ వారికి తొమ్మిది సంవత్సరాలు గడిచినా ఓవర్‌మెన్ ప్రమోషన్ ఇవ్వలేదని, హెడ్ ఓవర్ మెన్ (ఏ1) తరువాత సీనియారిటీ ఆధారంగా ఎలాంటి పరీక్ష లేకుండా ఎంజీటీ అండర్ మేనేజర్ ప్రమోషన్ కోలిండియాలో మాదిరిగా ఇవ్వాలని కోరారు. చార్జీ అలవెన్స్‌లు కూడా కోల్ ఇండియాలో అమలవుతున్న విధంగా సింగరేణిలో అమలు చేయాలని విన్నవించారు. మైన్స్ రెగ్యులేషన్ ప్రకారం ఓవర్‌మెన్ విధులు నిర్వర్తించాలి. కానీ అదనపు బాధ్యతలు కేటాయిస్తున్నట్లు చెప్పారు. వీటివల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందన్నారు. ఏ1 గ్రేడ్ వారు కన్వేయన్స్ అలవెన్స్ కొరకు ప్రతీనెల దరఖాస్తు చేసుకునే విధానాన్ని రద్దు చేయాలని తెలిపారు. ఓపెన్ కాస్ట్‌లో నడిచే క్యాంపర్లకు ఎయిర్ బ్యాగ్స్ ఉన్న వాహనాలను మాత్రమే టెండర్లకు పిలవాలని వీటి ద్వారా కొంతవరకు ప్రమాదం జరిగినప్పుడు డ్రైవర్ ప్రాణాపాయం నుంచి సురక్షితంగా బయటపడే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. వై.వెంకటేశ్వరరావు, కొత్తపల్లి రమేష్‌బాబు, గడల నరసింహారావు, విజయగిరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించండి..



రుద్రంపూర్ పాలిటెక్నిక్ వద్ద డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీ చేస్తున్న టూటౌన్ ఎస్సై శ్రీనివాస్

కొత్తగూడెంటౌన్: మద్యం తాగి వాహనాలను నడపరాదని, ప్రతీ వాహనదారుడు ట్రాఫిక్ నియమాలను పాటించాలని రామవరం టూటౌన్ ఎస్సై బి.శ్రీనివాస్ అన్నారు. బుధవారం రుద్రంపూర్ పాలిటెక్నిక్ వద్ద ఎస్సై శ్రీనివాస్ డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనదారులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రతీ వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాంగ్ రూట్, ట్రిబుల్ రైడ్, మద్యం తాగి వాహనాలను నడపవద్దన్నారు. బండికి నంబర్ ప్లేట్‌లు తప్పకుండా ఉండాలన్నారు. వాహన పత్రాలు, లైసెన్స్‌లను పరిశీలించారు. వాహనపత్రాలు, లైసెన్స్ లేనివారికి జరిమానా విధించి కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ తనిఖీల్లో టూటౌన్ పోలీసులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ



విగ్రహాన్ని ఆవిష్కరించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్

జూలూరుపాడు: కాకర్ల గ్రామంలో బుధవారం మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహాన్ని ఆవిష్కరించారు. టీడీపీ కాకర్ల గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విగ్రహాన్ని ఆ పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానుల నడుమ టీడీపీ రాష్ట్ర నాయకుడు బక్కని నరసింహులు, నన్నూరి నర్సిరెడ్డి, కూరపాటి వెంకటేశ్వర్లు, వాసిరెడ్డి రామనాథంలతో కలిసి వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ... బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎన్టీఆర్ ఎంతో కృషి చేశారన్నారు. రోకటి రంగారావు, ఆరెం రామయ్య, కాపా కృష్ణమోహన్, రావుట్ల సత్యనారాయణ, చలపతి, పి.రామారావు, తాతా సుధాకర్, కట్రం స్వామి, కొండబాల కరుణాకర్, చావా వెంకటేశ్వర్లు, రాచబంటి కృష్ణారావు, తుమ్మలపల్లి వెంకటేశ్వర్లు, వడ్డె వెంకటనారాయణ, చలమల గోవిందు, చల్లగుండ్ల వెంకటేశ్వర్లు, లేళ్ల వెంకటరెడ్డి, యల్లంకి సత్యనారాయణ, మాలోత్ మంగీలాల్ నాయక్, గుండెపిన్ని వెంకటేశ్వర్లు, యాసా నరేష్, చావా వెంకటరామారావు పాల్గొన్నారు.